# నగరంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్



2 లో

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం । 4 । మే । 2024 । పేజీలు : 10



# ప్రచారానికి పరుగులు

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 03, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల పోలింగ్ తేది సమీపిస్తున్న కొద్ది ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ వేగాన్ని మరింత పెంచుతున్నారు. ఎన్నికల ప్రచారానికి కేవలం వారం రోజులే (మే11) వరకు మాత్రమే గడువు ఉండటంతో అభ్యర్థులు మండు టెండలోనూ విరామం లేకుండా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. సభలు, సమావేశాలు నిర్వహిస్తు ఓటర్ల ను తమ వైపు తిప్పుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు కేవలం నియోజకవర్గాల వారీగా సమావే శాలు నిర్వహించిన నేతలు ఇప్పుడు మేజర్ గ్రామాల్లో, మండలాల్లో సైతం ప్రచారాన్ని పెంచారు. విజయమే లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో పార్టీల అభ్యర్థులు, అధినేతలు, మిగతా 2లో..

**మిగిలింది వారం రోజులే**

**వేగం పెంచిన ప్రధాన పార్టీలు**

**అభ్యర్థుల గెలుపు బాధ్యతలు తీసుకున్న ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు**



## బీఆర్ఎస్ తరపున స్వచ్ఛందంగా ప్రచారం చేస్తున్న ప్రజలు

మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

మోడీ, రేవంత్ రెడ్డి ఒక్కటే

బీఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్

2 లో

మే 8న వరంగల్‌కు రానున్న

## ప్రధాని నరేంద్ర మోడీ

- ఎన్నికల బహిరంగ సభలో ప్రసంగం
- భారీ జన సమీకరణకు కసరత్తు
- లక్ష మందితో భారీ బహిరంగ సభ ఏర్పాట్లు
- ఇంటింటికి బిజేపి అహ్వానం
- బిజేపి పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఆరూరి రమేష్



2 లో



## మీ ఇంటి బిడ్డగా నిండు మనస్సుతో ఆశీర్వదించండి

చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే బీజీపీలోకి ఆరూరి

భూకబ్జాలతో అక్రమాస్తులు

ఆరూరి నియోజకవర్గ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదు

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య

8 లో



## నగరంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 3 ,మేజర్ న్యూస్: ఎన్నికలు ప్రశాంతంగా నిర్వ హించడంలో భాగంగా స్థానిక పోలీసులతో పాటు సెంట్రల్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో మట్టేవాడ, ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో శుక్రవారం పోలీస్ కవాతు నిర్వహించారు . వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొన్న కవాతు పోచమ్మ మైదాన్ నుండి ప్రారంభమైన కవాతు మండిబజార్, చౌరస్తా, వరంగల్ రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ఈ నంద ర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, అర్బన్ ప్రజల ఓట్ల శాతం పెంచడంతో పాటు ఎన్నికల వేళ శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలిగించేందుకు పోలీస్ కవాతు నిర్వహించినట్లు తెలిపారు. కవాతు లో మూడు కంపెనీల సి. ఆర్. పి. ఎస్, సివిల్, డిస్ట్రిక్ గారడ్స్ పోలీసులు పాల్గొన్నారు. కార్య క్రమంలో డీసీపీ అబ్దుల్ భారీ, ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్, సీఆర్. పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్ భగత్, ఏసీపీ లు నందిరామ్ నాయక్, దేవేందర్ రెడ్డి, తిరుమల్తో పాటు సెంట్రల్ జోన్ ఇన్స ఇన్స్ స్పెక్టర్లు ఎస్. ఐలు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రచారానికి పరుగులు

మొదటి పేజీ తరువాయి..

ప్రజా ప్రతినిధులు ఎన్నికల ప్రచార వేడిని పెంచారు. అభ్య ర్థుల గెలుపు బాధ్యలు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేల కు అప్పగించడంతో రెండు లోక్ సభ స్థానాల్లోనూ ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఎన్నికల ప్రచార పర్వానికి సమయం తక్కువగా ఉండటంతో పార్టీలు ప్రధానంగా ప్రచార రథాలు , సోషల్ మీడియాపై ఎక్కువగా దృష్టి పెడుతున్నారు. వీలైనంత ఎక్కువ సంఖ్యలో ప్రచార రథాల ద్వారా వీధుల్లో మైక్ ల మోత తో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.

### ఓటర్లకు గాలం....

ఉమ్మ డి జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాల్లో పాగా వేసేందుకు అభ్యర్థులు వ్యూహ ప్రతి వ్యూహాలతో ముందుకు వెళ్లుతున్నారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేస్తు ఓట్లు రాబట్టడానికి ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తృతంగా వ్యాపించి ఉండటంతో ప్రచారానికి సమయం లేక ఎక్కువ ఓటర్లు ఉన్న పట్టణాలు, గ్రామాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నారు. ప్రాబ ల్యం ఉన్న సామాజిక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి గంపగుత్తగా వారి ఓట్ల ను పొందేందుకు అసక్తి చూపుతున్నారు. పోలింగ్ సమయం సమీపిస్తుం డటంతో అభ్యర్థులు రోజు వారీ ప్రణాళికలు సిద్ధం చేస్తుకుంటున్నారు. అందివచ్చిన అవకాశాలను ప్రధాన పార్టీలైన బిజేపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఉపయోగించుకుంటూ ప్రచారాన్ని ముమ్మ రం చేశారు. గ్రామాల్లో, మండలాల్లో సైతం ప్రచారాన్ని పెంచారు. విజయమే లక్ష్యంగా క్షేత్ర స్థాయి లో పార్టీల అభ్యర్థులు, అధినేతలు , ప్రజాప్ర తినిధులు , కుటుంబ సభ్యులతో ఎన్నికల ప్రచార వేడి ని పెంచుతున్నారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు తీవ్ర స్థాయిలో పోటీ పడుతున్నారు.

### ఇంటింట ప్రచారాలు...

ఎన్నికల గడువు సమీపిస్తుండడంతో ఇంటింట ప్రచారాలు పట్టణ కేంద్రాలలో షురు చేశారు.అయితే రోజు రోజుకి ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండటంతో అభ్యర్థులకు తల నొప్పిగా మారింది.అయితే అనునిత్యం 42 డిగ్రీలలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో ఇంటింట ప్రచారాలు నిర్వహి స్తున్నా రు. ఉదయం 10 గంటలకే ప్రచారాలు ముగించాల్సి వస్తుంది. మధ్యాహ్నం వేళ ఫంక్షన్ హాలు, మీటింగ్ హాల్‌లో ముఖ్య నాయ కులు, కార్యక ర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.తిరిగి సాయంత్రం 5 గంటలతరువాతే ప్రచారం కోసం కాలు బయట పెట్టాల్సి వస్తుంది. ఎండ వేడిమికి పగటి సమయం వృథా అవుతుండటంతో రాత్రి 9 గంటల వరకు అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రాబల్యం ఉన్న సామాజిక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి గంపగుత్తగా వారి ఓట్ల ను పొందేందుకు అసక్తి చూపుతున్నారు.

## బీఆర్ఎస్ తరపున స్వచ్ఛందంగా ప్రచారం చేస్తున్న ప్రజలు



హనుమకొండ , మే 03, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ తరపున ప్రజలే స్వచ్ఛందంగా ప్రచారం చేస్తున్నారని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం వినయ్ భాస్కర్ బీఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్‌తో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ దొంగ హామీలు అమలు చేసే వరకు కొట్లాడుతా మన్నారు. అనతి కాలంలో విఫలమైన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని బీఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. కాంగ్రెస్, బిజేపి పార్టీల కు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను ఓటు అడిగే హక్కు లేదన్నారు. తనను భారీ మెజార్టి తో గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# మే 8న వరంగల్‌కు రానున్న ప్రధాని నరేంద్ర మోడీ

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 03, మేజర్ న్యూస్ : దేశ ప్రధాని నరేంద్రమోడీ ఈనెల 8న వరంగల్ కు రానున్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార నిమిత్తం ప్రధాని మోడీ జిల్లా కు వస్తున్నారు. శుక్రవారం బిజేపి నాయకులతో కలిసి బిజేపి అభ్యర్థి ఆరూరి రమేష్ ఏర్పాట్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బిజేపి పార్టీ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు గ్రేటర్ వరం గల్ పరిధి లోని 44 డివిజన్ లక్ష్మీ పురం లో భారీ బహిరంగ సభ కు సన్నాహాలు జరుగుతున్నట్లు బిజేపి పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఆరూరి రమేష్ తెలిపారు.

ఇంటింటికి బిజేపి అహ్వానం...

ఈనెల 8వ తేది ప్రధాని నరేంద్ర మోది వరంగల్ పర్యాటన నేపథ్యంలో ఇంటింటికి బిజేపి అహ్వానం పంపిస్తున్నట్లు ఆరూరి రమేష్ తెలిపారు. భారత ప్రధాని ఉదయం 11. 30 నిమిషాలకు మామునూరు ఎయిర్ పోర్ట్





కు చేరుకుంటారని చెప్పారు. 11.50 నిమిషా లకు సభ ప్రాంగణానికి చేరుకొని బిజేపి అభ్యర్థి ఆరూరి గెలుపు కోసం ప్రసంగిస్తారని తెలిపారు. సభ కు వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు పార్టీల కతీతంగా వచ్చి సభ ను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. పార్లమెంట్ నియోజకవర్గాల నుండి లక్ష మంది తరలి వస్తారని , పార్కింగ్ ఇతర ఏర్పాట్ల ను నేతలతో కలిసి పరిశీలించినట్లు ఆరూరి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో బిజేపి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యేలు రాజేశ్వర్ రావు, శ్రీరాములు, కొంటేటి శ్రీధర్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కిర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్య బృందం పూజలు



గణపురం మే 03 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం పర్వదినం సందర్భంగా భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్యుల బృందం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. గణపతి పూజతో అర్చకులు నరేష్ పూజా కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం స్వామివారికి నందీశ్వరునికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు.



## బిజెపి ఎంపీ అభ్యర్థి సీతరాంనాయక్ గెలుపు కోరుతూ ప్రచారం



డోర్నకల్ మే 3: మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ గెలుపు కోసం డోర్నకల్ బిజెపి శ్రేణులు విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. డోర్నకల్ మెయిన్ రోడ్డు, కూరగాయల మార్కెట్,గాంధీ సెంటర్, బాపూజీ నగర్, ఇందిరానగర్ లలో బిజెపి ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ గెలుపు కోసం ఇల్లు ఇల్లు తిరిగి ఈ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగ డోర్నకల్ పట్టణ అధ్యక్షులు గుగులోతు.దేవ్ సింగ్ నాయక్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అత్యధిక సీట్లు గెలుచుకొని కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు.మరోసారి భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలను చేపట్టడం ఖాయమని వివరించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బాసాని నాగేశ్వరరావు, గణేష్, చింతమల్ల జయరాజ్, రెహమాన్, సుమన్,పవన్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకు

# చలివేంద్రాలు అవసరం

### డోర్నకల్ సిఐ ఉపేందర్ రావు



డోర్నకల్ మే 3: మేజర్ న్యూస్ (సూర్య): వేసవికాలంలో ప్రజలు ,ప్రయాణికులు, బాటసారుల దాహార్తి తీర్చేందుకు గ్రామాల్లో పట్టణ ప్రధాన కూడలిలో చలివేంద్ర కేంద్రాలు చాలా అవసరమని డోర్నకల్ సీఐ ఉపేందర్ రావు అన్నారు.డోర్నకల్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో అడ్డా ఎదురుగా చలివేంద్ర కేంద్రాన్ని సిఐ ప్రారంభించారు.ఈ సందర్భం గా సిఐ ఉపేందర్ రావు మాట్లాడుతు ప్రజలు మండుటెండలో తిరగ వద్దని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని ప్రజలు ఎండదెబ్బకు అస్వస్థకు గురయ్యే అవకాశం ఉందని ఎండలలో ఎట్టి పరిస్థితుల్లో తిరగవద్దని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్ర మంలో స్థానిక పోలీసులు,ఆటో యూనియన్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

### దత్త భక్తుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



కేసముద్రం, మే 3 ,మేజర్ న్యూస్ (సూర్య): శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ఆశీస్సుల తో, శ్రీశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ అనుగ్రహం తో కేసముద్రం స్టేషన్ గాంధీ సెంటర్ లో దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు,దత్త భక్తుల ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రం ప్రారంభించారు.సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజ్జాల ప్రభాకర్,తేరాల సమ్మయ్య, మంచన శంకర్ రావు,లెంకలపల్లి నాగేశ్వర రావు,తేరాల శ్రీనివాస్, తౌనుపునూరి వెంకటేశ్వ ర్లు,మడూరి లింగమూర్తి, బాటసారులకు మజ్జిగ అందజేసి చలివేంద్రం ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. వేసవికాలం నేపథ్యంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభించడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహమ్మద్ అయుబ్ ఖాన్,మహమ్మద్ నవాజ్ అహ్మద్, ఇస్మాయిల్, ఎస్కే రఫీ ఆనందం వ్యక్తం చేస్తూ వేసవిలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో పుణ్య కార్యమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పుల ఏకాంతం, మడుపు కృష్ణమూర్తి, కొప్పుల శంకర్, ఉప్పల వంశీ, గుగులోత్ విజయ్, లేగల్ల భాస్కర్ రెడ్డి,వేణు,వీరన్న,రామడుగు వెంకటాచారి, తోట సుధాకర్ , నమన్ దత్త, సురేష్ దత్త భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో జయశంకర్ జిల్లాకు బంగారు పతకాలు



: భూపాలపల్లి రూరల్ మే 03, మేజర్ సూర్య న్యూస్ సూర్య : మే 1, 2వ తేదీలలో వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా కిక్ బాక్సింగ్ ఆధ్వర్యంలో తెలంగాణా కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ 2024 పోటీలు నిర్వహించగా ఈ పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కిక్ బాక్సింగ్ క్రీడాకారులు పాల్గొని పలు విభాగాలలో పతకాలు సాధించినట్లు సీనియర్ మాస్టర్, కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జయశంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటే శ్రీనివాస్ ( మాదాసి ) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రియేటివ్ ఫామ్ వెపన్ విభాగంలో బోగ శ్రీవేణి బంగారు పతకం, తాడబోయిన హరిణి వెండి పతకం, ఐలవేణి నిత్య బంగారు పతకం, ఐలవేణి కుశాంత్ బంగారు పతకం, కంటె భాను మైత్రేయ బంగారు పతకం, పాయింట్ ఫైటింగ్, లైట్ కాంటాక్ట్ విభాగాలలో శ్రీ వైష్ణవి రెండు బంగారు పతకాలు, సంజన శ్రీ రెండు బంగారు పతకాలు, హరిణి రజిత , శ్రీవేణి రజిత పతకం, నిత్య శ్రీ వెండి పతకం, మాదాసి విధిష దేవి రజిత పతకం, కుశాంత్ బంగారు పతకం, భాను మైత్రేయ బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను, సీనియర్ ఇన్స్ట్రక్టర్, కోచ్ గోసిక అశోక్ లను కిక్ బాక్సింగ్ అసోసియేషన్ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి మహిపాల్, మాస్టర్లు ఆవుల రాజనర్సు, శేఖర్, రాజు, తిరుపతిలు ప్రతేకంగా అభినందించినట్లు మాస్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు.





## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

### పిఆర్ఏ ఈ కాట్రపల్లి ప్రత్యేక అధికారి శ్రీ ప్రియ

రాయపర్తి మే 3 (మేజర్ న్యూస్ సూర్య): గ్రామీణ ప్రాంతాలలోని వలస కూలీలను నివారించేందుకు ప్రభుత్వం ఉపాధి హామీ పనులను చేపడుతుందని ఈ పనులను ఉపాధి హామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని పి ఆర్ ఏ ఈ కాట్రపల్లి ప్రత్యేక అధికారిని శ్రీ ప్రియ కోరారు శుక్రవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని పెద్ద చెరువులో చేపడుతున్న ఉపాధి హామీ పనులను పి ఆర్ ఏ ఈ శ్రీ ప్రియ పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీలకు పని కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఉపాధి హామీ పనులను చేపడుతుందన్నారు ఈ పనులలో కూలీలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనులు చేసి ప్రభుత్వ అందిస్తున్న కూలీ డబ్బులను తీసుకోవాలన్నారు పనులు చేస్తున్న కూలీలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు వేసవికాలం కావడంతో కూలీలు ఉదయం 6 గంటలకు పనులు మొదలుపెట్టి ఉదయం తొమ్మిది గంటల వరకు పూర్తి చేయాలన్నారు మంచినీటి సౌకర్యం తో పాటు వడదెబ్బ తగలకుండా అక్కడక్కడ చలువ పందిరిల్లు ఏర్పాటు చేయాలన్నారు ఆమె వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేందర్ ఫీల్ అసిస్టెంట్ అరుణ కూలీలు గాదే సోమయ్య గిరుక స్వప్న శోభ యాకయ్య బుచ్చమ్మ రాములు పద్మ కుమార్ సుగుణమ్మ కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని కాంగ్రెస్‌ను గెలిపించాలి

### కాంగ్రెస్ పార్టీతోనే ఉపాధి హామీ పథకం షురూ

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి



నెల్లికుదురు మే 3 మేజర్ న్యూస్(సూర్య) పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నిఅత్యధిక మెజారిటీతో గెలిపించాలనిబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్లయాదవ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని బ్రాహ్మణ కొత్త పెల్లి గ్రామంలో మానుకోట జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డిమండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల మురళి ఆధ్వర్యంలోప్రచారాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి న్యాయం చేసింది చేసేది కాంగ్రెస్ పార్టీ అని,గతంలో ఉపాధి హామీ పథకంప్రవేశపెట్టిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.రాష్ట్ర నిధులతో పాటు కేంద్ర నిధులు మన అభివృద్ధికిబాటలు వేయాలంటే అత్యధిక మెజారిటీతో బలరాం నాయక్ ని గెలిపించాలని అన్నారు.మనం ఇచ్చే అత్యధిక మెజారిటీ నే రాహుల్ గాంధీని ప్రధానమంత్రి కావడానికి కారణమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్,పెరుమాండ్లమల్లేశం గౌడ్, పట్నం శెట్టి నాగరాజు,యాకసాయిలు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జెల్లయాకన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్, పెరుమాండ్ల శ్రీధర్,అశోక్,దేశ బోయిన శ్రీనివాస్, కోల బిక్షం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై బీజేపీ మోసపూరిత వాగ్దానం



### వర్గీకరణ అంశం కోర్టులో ఉండగా ఎలా ప్రకటిస్తారు?

### వర్గీకరణ పై సీఎం రేవంత్ రెడ్డికి వివరించిన టీపీసీసీ ప్రచార కో-ఆర్డినేటర్ ప్రో .గాదె దయాకర్

గీసుగొండ: ఏప్రిల్ 3 (మేజర్ న్యూస్ సూర్య )హైదరాబాద్ లోని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దీపా దాస్ మున్షి సమక్షంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం లో ఎస్సి వర్గీకరణ విషయం పై బీజేపీచేస్తున్న కుట్రలను టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదె దయాకర్ సీఎం కు వివరించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు 11 నవంబర్, 2023 న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో బీజేపీ, ఎం.ఆర్.పి.ఎస్. కలిసి నిర్వహించిన విశ్వరూప మహాసభలో బిజెపి ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ చేయడం సాధ్యం కాదనే వాస్తవాన్ని దాచి పెట్టి వర్గీకరణ చేస్తామని రాష్ట్ర ప్రజలను, మాదిగలను నమ్మించే ప్రయత్నం చేశారని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం కోరిన విధంగా నియమించబడిన జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ సిఫారసు చేసిన విధంగా రాజ్యాంగంలోని 341వ అధికరణను సవరించి రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఇచ్చే విధంగా రాజ్యాంగ సవరణ చేయడం సాధ్యంకాదని మంత్రి ఎ. నారాయణస్వామి రాజ్యసభలోనే లిఖితపూర్వకంగా ప్రకటించారని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 341వ అధికరణ సవరించాలంటే పార్లమెంట్లో 2/3 మెజారిటీతో పాటు దేశంలోని సగం రాష్ట్రాలు అట్టి రాజ్యాంగ సవరణను ఆమోదించాలనేది రాజ్యాంగ సవరణ పద్ధతి.బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలని దేశంలోని మొత్తం రాష్ట్రాల అభిప్రాయాలను కోరగా ఇరవై రాష్ట్రాల నుండి రెండు కేంద్రపాలిత ప్రాంతాల నుండి సమాదానాలు స్వీకరించగా అందులో ఏడు రాష్ట్రాల నుండి మాత్రమే ఎస్.సి.ల వర్గీకరణకు అనుకూలంగా నివేదికలు పంపరన్నారు. పదమూడు రాష్ట్రాల నుండి మరొక కేంద్రపాలిత ప్రాంతం నుండి వర్గీకరణకు వ్యతిరేకంగా నివేదికలు వచ్చాయని,ఒక కేంద్రపాలిత ప్రాంతం ఏ అభిప్రాయం తెలుపలేదని అన్నారు. కేంద్రప్రభుత్వానికి అందిన ఈ అభిప్రాయాల ఆధారంగా కేంద్ర ప్రభుత్వమే వర్గీకరణ సాధ్యంకాదని సదరు మంత్రి ఎ. నారాయణస్వామి రాజ్యసభలో లిఖిత పూర్వకంగా ప్రకటించారని, వర్గీకరణ సాధ్యంకాదనే వాస్తవాన్ని మరుగుపర్చి ఎం.ఆర్.పి.ఎస్. బీజేపీ 11 నవంబర్, 2023 నాటి విశ్వరూప మహాసభలో వర్గీకరణ చేస్తామని తప్పుడు హామి ఇచ్చి మాదిగలను, తెలంగాణ రాష్ట్ర ప్రజలను తప్పుద్రోవ పట్టించడం జరిగిందని పేర్కొన్నారు. 2023లో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మరియు నేడు జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల ఓట్లను రాబట్టుకునే ఉద్దేశంతో బీజేపీ ప్రభుత్వం తప్పుడు హామీలు ఇచ్చిందని ,అతి ముఖ్యమైన విషయమేమిటంటే ఒక అంశం మీద దేశ సర్వోన్నత న్యాయస్థానంలో వర్గీకరణ అంశము పేరుతో ఏడుగురు న్యాయమూర్తులు విచారించుటకు సిద్దం అవుతున్న సమయంలో వర్గీకరణ చేస్తామని, దానికోసం కమిటీని నియమిస్తామని విశ్వరూప మహాసభలో ప్రకటించడం సబ్ జస్టిస్ అవుతుందన్నారు. వివిధ రాష్ట్రాల అభిప్రాయం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా వచ్చినాకూడా బీజేపీ ప్రభుత్వం ద్వారా విశ్వరూప మహాసభలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధం చేస్తామనే హామి ఇవ్వడం రాజ్యాంగ పద్ధతుల మీద నమ్మకం లేదని స్పష్టం అవుతున్నదన్నారు. బీజేపీ మాదిగలను మోసం చేస్తూ,తప్పుడు హామీలు ఇప్పించి మాదిగల ఓట్లను పొందాలని చూస్తుంది అని వివరించారు.కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, తెలంగాణ రాష్ట్ర యస్. సి. కమిషన్ ఛైర్మెన్ నాగరిగారి ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

# ఏటూర్ నాగారంలో ఇస్మార్ట్ దొంగలు షార్ట్ ఫిల్మ్ ప్రారంభం

ఏటూరునాగారం. మే 3. మేజర్ న్యూస్ సూర్య: గోరంట్ల ఎంటర్ టైన్ మెంట్స్ గోరంట్ల సదానందం – చంద్రకళ సమర్పణలో ఇస్మార్ట్ దొంగలు ఏటూర్ నాగారంలోని ఔత్సాహిక కళాకారులతో 'ఇస్మార్ట్ దొంగలు' అనే షార్ట్ ఫిల్మ్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఉదయం జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి ఏటూర్ నాగారం సీఐ మండల రాజు క్లాప్ నివ్వగా , పిఎసిఎస్ ఛైర్మన్ కూనూరు అశోక్ కెమెరా స్విచాన్ చేశారు. ఇక ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ బి. వరప్రసాద్ రావు దర్శకత్వం వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆకులవారి ఘణపురం , క్రాస్ రోడ్ లోని శ్రీ ఆంజనేయస్వామి గుడిలో జరగడం విశేషం. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ షార్ట్





ఫిల్మ్ ఉంటుందని, అంతా లోకల్ టాలెంట్ తో 'ఇస్మార్ట్ దొంగలు' తీస్తున్నామని దర్శకుడు గోరంట్ల సత్యం తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఐ మండల రాజు, డాక్టర్ బి. వరప్రసాద్ రావు, చిప్ప అశోక్, కూనూరు అశోక్, పెండ్యాల ప్రభాకర్, పెండ్యాల భాస్కర్, కోడి వెంకట్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. నిర్మాతలు : గోరంట్ల రజిత – గోరంట్ల శ్రీ హర్షిత సంగీతం : బల్లెపల్లి. మోహన్కెమెరా : సాయి కృష్ణ వి ఎఫ్ ఎక్స్ శివ కథ ,స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం : గోరంట్ల సత్యం తారాగణం: పెండ్యాల భాస్కర్ , హస్సేన్ , కోడి వెంకట్ , నూతి రమేష్, బుజ్జి, అశోక్, బండారి రాజుమొగిలి, ఎమ్ వి ప్రతాప్ ఆనంద్, ప్రభాకర్ , పెండ్యాల ప్రభాకర్ తదితరులు.



# బలరాం నాయక్ గెలుపే లక్ష్యం

## మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న

## ధన్నసరిలో ఇంటింట ఎన్నికల ప్రచారం

కేసముద్రం, మే 3 ,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే తమ లక్ష్యం అని ధన్నసరి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న అన్నారు. గ్రామ ఉప సర్పంచ్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు, కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించి,సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం అమలుపరుస్తున్న 6 గ్యారంటీలను వివరిస్తూ, చేతి గుర్తుపై ఓటు వేసి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొండా సురేష్, వార్డ్ మెంబర్ నరేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి,మహేష్, నర్రా అశోక్, మునేష, అజిత్ రెడ్డి, మహిపాల్, సన్నీ, అశోక్, మహేష్, అరవింద్, తేజావత్ మహేష్, రాకేష్, సేవల్, తరుణ్, చింటు, పవన్, అఖిల్, చరణ్, కుమార్ ,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## 'మాదిగ హక్కుల దండోర '

## రాష్ట్ర అధ్యక్షునిగా గనిపాక ప్రదీప్



గీసుగొండ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని గొర్రెకుంట గ్రామానికి చెందిన గనిపాక ప్రదీప్ 'మాదిగ హక్కుల దండోర ' రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ హక్కుల కోసం వారి అబివృద్ధి కోసం చేస్తున్న పోరాటాన్ని గుర్తించి రాష్ట్ర వ్యస్థాపక అధ్యక్షులు యాతాకుల భాస్కర్ మాదిగ తనను రాష్ట్ర అధ్యక్షునిగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర వ్యయస్థాపక అధ్యక్షులు యాటాకుల భాస్కర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాదాసి భాస్కర్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మాదిగ హక్కుల కోసం తాను నిరంతరం పోరాడుతానని ఆయన అన్నారు.

# విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి

## విద్యుత్ శాఖ అధికారి నిఖిల్



రాయపర్తి ఏప్రిల్ 3 (మేజర్ న్యూస్ సూర్య): వేసవికాలంలో లూజు లైన్లు తెగిపడి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని మైలారం విద్యుత్ శాఖ అధికారి నిఖిల్ ఆదేశించారు విద్యుత్ భద్రత వారోత్సవాలు సందర్భంగా మండలంలోని మైలారం సబ్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం విద్యుత్ శాఖసిబ్బందితో కలిసి విద్యుత్ శాఖ అధికారి నిఖిల్ వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏఈ నిఖిల్ మాట్లాడుతూ వేసవికాలంలో ఎక్కడైనా లూజు వైర్లు కనపడిన కర్రలు పాతినట్లు గుర్తించిన వెంటనే వాటి మరమ్మత్తులు చేపట్టి పునరుద్ధరించాలన్నారు వేసవికాలంలో పశువులు గేదెలు గొర్రెలు ఎక్కువగా సంచరిస్తుంటాయి కాబట్టి విద్యుత్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు వేసవికాలంలో కరెంటు అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు ట్రాన్స్ఫార్మర్లకు ఏవి స్విచులు పనిచేస్తున్నాయా లేదా అని చెక్ చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ ముజాఫర్ జేఎల్ఎంలు శ్రీనివాస్ సునీల్ దయాకర్ అన్వర్ శ్రీకాంత్ రాజు సురేందర్ తదితరులు పాల్గొన్నారు



# క్రీడలతో మానసిక ఉల్లాసం

## గీసుగొండ సిఐ పవన్ కుమార్

గీసుగొండ ఏప్రిల్3 మేజర్ న్యూస్ సూర్య : స్పోరట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డిఎస్ఏ) ఆధ్వర్యంలో గీసుగొండ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్నిగీసుకొండ సీఐ ఎల్ పవన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోని క్రీడలలో గీసుకొండ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని,క్రీడలు ఉల్లాసాన్ని కల్గిస్తాయని అన్నారు.కార్యక్రమంలో గీసుగొండ ఎస్సై వెంకన్న ,క్యాంప్ ఇన్చార్జి కోట రాంబాబు, ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణ కంటి రామ్మూర్తి ,ఇనుముల ప్రభాకర్ పాల్గొన్నారు.

## తొర్రూర్ మండలం కంటాయపాలెం

## గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఇంటింటి ప్రచారం



తొర్రూరు మే 3 మేజర్ న్యూస్ (సూర్య): తోరూర్ మండలం కంటాయపాలెం గ్రామంలో శుక్రవారం ఉదయం వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కొరకై పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మోకటి. వెంకన్న, బొడ్రాయికి నమస్కరించి కొబ్బరికాయ కొట్టి ప్రచార కార్యక్రమాన్ని ,ఇంటింటి ప్రచారం చేసినారు. డాక్టర్ కడియం కావ్య చెయ్యి గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కంటాయపాలెం గ్రామస్తులను కోరినారు. కార్యక్రమంలో ఎస్సీ ,ఎస్టి, బిసి మైనార్టీ సెల్ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కురవి, మే 3,మేజర్ న్యూస్ (సూర్య): సీరోలు మండలం కొత్తూరు (సి) గ్రామానికి చెందిన బిఆర్ యస్ సీనియర్ నాయకులు చిప్పరపల్లి సైదులు,బచ్చులకూర వెంకన్న,చిప్పరపల్లి అశోక్,అన్నెపర్తి రాము లు బిఆర్ యస్ పార్టీ కి రాజీనామా చేసి సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు..ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారిని పాత కొత్త అనే అభిప్రాయ భేదాలు లేకుండా కలుపుకోని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.. పార్లమెంటు ఎన్నికల్లో యంపి అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం పనిచేయాలని గ్రామ నాయకులకు సూచించారు.. అనంతరం కోత్తూరు (సి) గ్రామం లో పార్లమెంటు యంపి అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కొరకు ఇంటింటికీ ప్రచారం చేశారు..ఈ కార్యక్రమంలో మండల నాయకులు మలిశెట్టి వేణు,పగడాల క్రిష్ణా రెడ్డి,చిప్పరపల్లి వెంకన్న, చిట్టూరి లక్ష్మి నారాయణ,రాయభారపు వినయ్,వీరిశెట్టి శ్రీను,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# సీతారాం నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి



## జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్

కేసముద్రం, మే 3 ,మేజర్ న్యూస్ (సూర్య): మానుకోట పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మహబూబాబాద్ జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్ పిలుపునిచ్చారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు శుక్రవారం కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను పర్యవేక్షించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు చల్లని మజ్జిగ అందజేశారు. అనంతరం పార్టీ జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్ మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నరేంద్ర మోడీ మరోమారు భారత ప్రధాని అయితేనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, నిరుపేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలలో జీవితాలలో ఆనందం వెల్లివిరిస్తుందని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో లెంకలపెల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ, సంతోష్, రాము ,కిరణ్, సంపత్, మహమ్మద్ ఖాసీం,వెంకన్న, సురేందర్,సతీష్,నవనీత్, అనిల్ ,సునీత్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# అయినవోలు మండల కేంద్రంలో ఆరూరికి ఘన స్వాగతం



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య మే (3): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని గురువారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు గత రెండు పర్యాలు ఎన్నికలో నిండు మనస్సుతో ఆశీర్వదించారు.మళ్లీ మీ ముందుకు ఎంపి అభ్యర్థిగా వస్తున్నా కాపాడుకోనే బాధ్యత మీదే.కేంద్రంలో ఈ సారి బిజెపి 400 సీట్లకు పైగా గెలుస్తున్నాం.నేను ఎక్కడ తిరిగినా ప్రజలు ఆదరిస్తున్నారు. బిడ్డ నువ్వు ఎండలో తిరగకు నిన్ను గెలిపించుకోనే బాధ్యత మాది అని అంటున్నారు.వరంగల్ పార్లమెంట్ అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు, రైల్వే లైన్లు, ఇండస్ట్రియల్ కార్నర్ లు వంటివి రావాలి... అందుకు నేను కృషి చేస్తాను.వరంగల్ పార్లమెంట్ లో పోటీ చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు స్థానికులు కాదు. ఇగ రేవంత్ రెడ్డి ఇక్కడకు వచ్చితగని మాటలు మాట్లాడుతున్నాడు. దేవుళ్ల మీద ఒట్టు వేసి రాజకీయం చేస్తున్నాడు. ఇచ్చిన హామీలు అమలు చేయని దద్దమ్మవు నువ్వు. రేవంత్ రెడ్డి ని మోసపూరిత మాటలు నమ్మి ఒక్కసారి ప్రజలు మోసపోయారు. కడియం శ్రీహరి గురించి ప్రత్యేకంగా మీకు చెప్పనవసరం లేదు. నమ్మించి మోసం చేసే వారిలో ప్రథముడు కడియం శ్రీహరి. వరంగల్ జిల్లాలో దళితులకు అన్యాయం చేసిన మొదటి వ్యక్తి కడియం శ్రీహరి. పదేళ్లు చంద్రబాబు ప్రభుత్వంలో, ఐదేళ్లు కేసీఆర్ కేబినెట్ లో పనిచేశారు. ఒక్కరంటే ఒక్కరికైనా దళితుడికి మేలు చేశారా? ఒక్క దళితుడికైనా ఏమైనా పదవులు

## నక్సలైట్లు ఆనాడే దళిత దొర అన్నారు
## ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై ఘాటు విమర్శ ఆరూరి

ఇప్పించారా?నిఖార్సయిన మాదిగ బిడ్డ, తెలంగాణ ఉద్యమంలో తన పదవికి రాజీనామా చేసిన తాటికొండ రాజయ్య గారి రాజకీయ జీవితం నాశనం చేసింది ఎవరు కడియం శ్రీహరి కాదానేను వర్ధన్నపేటలో మూడో సారి గెలిస్తే, ఎక్కడ మంత్రి అయితానో అనే భయంతో నన్ను ఓడించడానికి డబ్బులు ఖర్చు పెట్టారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో నాతో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు డబ్బులిచ్చి, కడియం శ్రీహరి వారితో నాకు వ్యతిరేకంగా పని చేయించారు. వారంతా ఇప్పుడు కాంగ్రెస్ లోకి వెళ్లిపోయారు.అర్థం కావడం లేదా కడియం శ్రీహరి చేసిన కుట్రలు.నా వెనుకే ఉండి, వెన్నుపోటు పొడిచి, నన్ను ఓడించిన వారు ఇవ్వాళ కడియం శ్రీహరి వెంట తిరుగుతున్నారు దళిత బిడ్డనైన నన్ను ఓడించడానికి సొంత పార్టీలోనే కుంపటి పెట్టిన నీచుడు కడియం శ్రీహరి మంత్రిగా ఉన్న సమయంలో అనేక మంది దళిత యువకులను ఎన్ కౌంటర్ చేసిన నరరూప రాక్షసుడు కడియం శ్రీహరి నక్సలైట్లు ఆనాడే కడియం శ్రీహరిని దళిత దొర అని పిలిచారు. ప్రజలకు దళిత బిడ్డ కావాలా దళిత దొర కావాలాఇది వరంగల్ ఆత్మగౌరవానికి సంబంధించిన అంశం.నేను కేవలం బిజెపి అభ్యర్థి మాత్రమే కాదు.





నిఖార్సయిన ఉద్యమ కారుడిని. నిఖార్సయిన దళిత బిడ్డను. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కూడా ఆలోచించాలి. కడియం కావ్యకు టికెట్ ఇచ్చినందుకే నేను పార్టీని వీడాను.కడియం శ్రీహరిని రాజకీయ సమాధి చేయడానికి కలిసి రావాలని కోరుతున్నాను.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉవ్వెత్తున ఎగిసిన దళిత ఉద్యమాన్ని అణచివేసింది కడియం శ్రీహరే. దళిత వర్గాల్లో చీలిక తెచ్చి, దళిత గొంతులను నొక్కింది కడియం శ్రీహరే. బిజెపి ఎస్సీ వర్గీకరణ చేస్తుంది. సాక్షాత్తూ ప్రధాన మంత్రి గారే హామీ ఇచ్చారు.నేను వరంగల్ ఎంపిగా గెలిస్తే...వరంగల్ లను దేశంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారుస్తా.వరంగల్ పార్లమెంటు పరిధిలోని అన్ని దేవాలయాలను, చారిత్రక కట్టడాలను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులు పట్టుకొస్తా. వరంగల్ జిల్లాలో టెక్స్ టైల్ పార్కు కోసం కేంద్ర నిధులు తెచ్చే బాధ్యత నాది ఐనవోలు మల్లన్న ఆశీస్సులతో, మీ అండతో పార్లమెంట్ లో అడుగు పెడతా...ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి ప్రదీప్ రావు,పార్లమెంట్ ప్రాభరి మురళీధర్ గౌడ్,అసెంబ్లీ కన్వీనర్ కేశవ రెడ్డి,పార్లమెంట్ కన్వీనర్ కుమారస్వామి,మాజీ దేవస్థాన చైర్మన్ జయపాల్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర రావు,పాక్స్ చైర్మన్ వనం రెడ్డి,నాయకులు ప్రభాకర్, మార్టిన్ లూథర్, ఎమ్మార్పీఎస్ నాయకులు,మండల గ్రామాల సర్పంచులు,బీజేపీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



కురవి మే 3, మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండల కేంద్రము రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు పెనుగొండ వీరభద్రప్రసాదరావు (తమ్మళ్ళ వీరన్న) ఇటీవల మృతిచెందగా మహబూబాబాద్ ఎంపి మాళోత్ కవిత వారి కుటుంబసభ్యులను పరామర్శించి, తమ్మళ్ళ వీరన్న చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల సీనియర్ నాయకులు నూతక్కి నరసింహారావు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నూతక్కి సాంబశివరావు, మాజీ ఉపసర్పంచ్ సంగెం భరత్ మాజీ వార్డు సభ్యులు ఇరుగు వెంకన్న,ఆమెడ మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వృద్ధురాలుకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ చేయూత

## బియ్యం,నిత్యావసర సరుకులు అందజేత

కేసముద్రం, మే 3, మేజర్ న్యూస్ (సూర్య): నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన నిరుపేద వృద్ధురాలు బుచ్చమ్మ తనకు భర్త పిల్లలు లేక నిస్సహాయ స్థితిలో ఒంటరిగా జీవిస్తున్న ఆమె దీన స్థితి చూసి దాసరి ప్రకాష్ విషయాన్ని తన మిత్రుడైన కేసముద్రం మండల కేంద్రానికి చెందిన సమ్మి గౌడ్ కు తెలుపగా వెంటనే స్పందించిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ సమ్మిగౌడ్ ఫౌండేషన్ ద్వారా బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. బుచ్చమ్మ కు తన జీవితాంతం తినడానికి బియ్యం,నిత్యావసర సరుకులను అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా దాసరి ప్రకాష్, ఆయన మిత్రబృందం మాట్లాడుతూ.. పేదల కోసం ఆలోచిస్తూ,వారి కష్టాలను తీరుస్తూ,కలలను సాకారం చేస్తున్న సమ్మి గౌడ్ ఫౌండషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో పెరుమాండ్ల బాబుగౌడ్, మహేందర్,శ్రీధర్,సురేష్, ప్రశాంత్ తదితరులు



పాల్గొన్నారు.



# సిపిఐ జాతీయ కార్యదర్శి మృతి

## నివాళులు అర్పించిన కురవి సిపిఐ కార్యవర్గం
## మానుకోట సభకు తరలిన సిపిఐ శ్రేణులు
## గుడిసె వాసులకు స్థలాలని క్రమబద్ధీకరించాలని వినతి

కురవి మే 3 మేజర్ న్యూస్ (సూర్య): సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు ఏఐకేస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మృతి పట్ల సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి కురవి మండల కార్యదర్శి కరణం రాజన్న కన్నె వెంకన్నలు విప్లవ జోహార్లు అర్పిస్తూ వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ సిపిఐ పార్టీ నిర్మాణ బాధ్యులుగా పనిచేసి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి పార్టీ విస్తరణకు తోడ్పడ్డ గొప్ప నాయకుడు అతుల్ కుమార్ అంజన్ అని కొనియాడారు. అనంతరం సిపిఐ మానుకోట పార్లమెంటరీ స్థాయి సభకు కురవి సిపిఐ శ్రేణులు భారీగా తరలివెళ్ళాయి.కురవి శివారులో గత 10 నెలలక్రితంసిపిఐ ఆధ్వర్యంలో వేసినగుడిసెలను క్రమబద్ధికరించి, ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలని పార్లమెంటరీ ఎన్నికల అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి కరణౌ రాజన్న బుర్ర సమ్మయ్య కన్నె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# మొదలైన హోం ఓటింగ్

వెంకటాపురం నూగూరు మే 3 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో అర్హులైన వృద్ధులు, వికలాంగుల కోసం ఎన్నికల కమిషన్ హోమ్ ఓటింగ్ ప్రక్రియను శుక్రవారం మొదలు పెట్టింది. ఈ మేరకు అధికారులు, వృద్దులు, వికలాంగుల దగ్గరకు వెళ్లి హోమ్ ఓటింగ్ లో భాగంగా వారితో ఓటు వేయించుకుంటున్నారు.పోలింగ్ కేంద్రాలకు రాలేని పరిస్థితిలో ఉన్న వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకోలేక పోతున్నారు. ఇది పోలింగ్ శాతంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నది. ఈ నేపథ్యంలో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం ఇంటి నుంచే ఓటు హక్కును





వినియోగించుకునే వెసులుబాటును కల్పించింది. సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించారు.. 85 ఏళ్లు పైబడిన వృద్ధులతో పాటు పోలింగ్ కేంద్రాలకు రాలేని వికలాంగులకు ఇంటివద్దే ఓటుహక్కును వినియోగించుకోవచ్చు.. ఈ ఆప్షన్ ను ఎంచుకున్నవారికి పోలింగ్ నిర్వహిస్తోంది ఈసీ.ఎన్నికల అధికారులు వృద్ధులు, వికలాంగుల ఇంటివద్దకే వెళ్లి బ్యాలెట్ పేపర్లను అందిస్తున్నారు. వారు తమకు ఇష్టమైన పార్టీ, అభ్యర్థికి ఓటేసిన తర్వాత బ్యాలెట్ బాక్సులో వేస్తున్నారు. ఇలా హోం ఓటింగ్ కోరుకున్నవారిలో కొందరు ఇప్పటికే ఓటుహక్కును వినియోగించుకుంటున్నారని మండల తహసిల్దార్ వెల్లడించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వీరభద్ర ప్రసాద్ ఈసీ ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# సొంత గూటికి చేరిన మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి



**40 కుటుంబాలు బిఆర్ఎస్ కి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరిక**

**కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

చెన్నారావుపేట మే 3 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, అమీనాబాద్ క్లస్టర్ ఇంచార్జి జల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.మాజీ ఎంపీపీ వీరారెడ్డితో పాటు సుమారు 40 కుటుంబాలు మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాదావత్ బాలు నాయక్ ల ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో నూతనంగా చేరిన వారికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యమౌతుందని రాహుల్ గాంధీ ప్రధాని కావడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే కాంగ్రెస్ కి ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధాని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 5 గ్యారంటీలను అమలు చేసిందని, ఆగస్ట్ 15 లోపు రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు.పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు జక్క రవి, కుర్ర వెంకటేశ్వర్లు, వీరస్వామి, మోతిలాల్, రాంరెడ్డి, పులిశేరు జంపయ్య, రజాక్, సౌరబ్ తిరుపతి, భద్రు, రవీందర్, వీరస్వామి, మోహన్ తో పాటు సుమారు 40 కుటుంబాలు నూతనంగా కాంగ్రెస్ లో చేరాయి.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాధు మధు సుధన్ రెడ్డి, మండల ఉపాధ్యాక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దన రమేష్, తప్పెట రమేష్, నారాయణ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, నాయకులు అంబాల రవి, జక్క వెంకన్న, బొంత శ్రీను, భూక్య సురేష్, నర్సు నాయక్, రమేష్ నాయక్, కిషన్, సుమన్, శ్రీను, బద్ర స్వామి, భద్రు, రాజు, జరుపుల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హామీలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దౌడు భరత్**



గీసుగొండ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విడుదల చేసిన తెలంగాణ ప్రత్యేక హామీలు తెలంగాణ యావ త్ ప్రజానీకానికి ఎంతో ఉపయో గకరంగా ఉంటుందని , తెలంగా ణను అభివృద్ధిపథం లో ముందు కు తీసుకెళ్లడానికి సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దౌడు భరత్ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా డ్రై పోర్ట్ ,సుప్రీంకోర్టు బెంచ్, నూతన ఎయిర్ పోర్టుల ఏర్పాటు, సైనిక పాఠశాలలు ,వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని,ఇవే కాకుండా సమన్యాయం ,రైతు న్యాయం ,కార్మిక న్యాయం, మహిళా న్యాయంతో ,పేద మధ్య తరగతి ప్రజలకు అండగా ఉండడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక హామీలు ప్రవేశపెట్టిందని తెలిపారు.ఎంపీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన ప్రత్యేక మేనిఫెస్టోను ప్రజలకు వివరించి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు

## వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ను గెలిపించుకుంటాం

**పిఎస్ఏ చైర్మన్ ఏర్కొండ రవీందర్ గౌడ్**



ఆత్మకూరు మే 03,(సూర్య న్యూస్): వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆత్మకూరు పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో తిరుమలగిరి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా చూడాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఉపాధి హామీ కూలి పని చేస్తున్న ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూర రాజేందర్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మోరే నరేష్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో శ్రీరామోజు లక్ష్మి మృతి

**కుటుంబ సభ్యులను పరామర్శించిన మానుకోట ఎమ్మెల్యే మురళి నాయక్**



గూడూరు మే 03 : మేజర్ న్యూస్ (సూర్య) అనారోగ్యంతో మృతి చెందిన శ్రీరామోజు లక్ష్మి కుటుంబాన్ని మానుకోట ఎమ్మెల్యే మురళి నాయక్ శుక్రవారం పరామర్శించారు. వివరాల్లోకి వెళితే మహబూ బాబాద్ జిల్లా గూడూరు మండలం బొద్దుగొండ గ్రామానికి చెంది న శ్రీ రామోజు లక్ష్మి గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. కాగా ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మురళి నాయక్ వారి కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తారని హామీ ఇచ్చారు. కాగా ఇటీవలే ఆమె భర్త చనిపోవడం జరిగింది. దీంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండ కృష్ణ ముదుగు వెంకన్న ఖాదర్ హుస్సేన్ సతీష్ రావు కారం లక్ష్మయ్య బోస్ దేవేంద్రరావు శ్రీకాంత్ మహేష్ వీరభద్రం సందీప్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మీ ఇంటి బిడ్డగా నిండు మనస్సుతో ఆశీర్వదించండి

**చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే బీజేపీలోకి ఆరూరి**

**భూకబ్జాలతో అక్రమాస్తులు**

**ఆరూరి నియోజకవర్గ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదు**

**వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య**

**బిజెపికి తెలంగాణ అంటే గిట్టదు**

**బిజెపి గత పదేళ్లలో తెలంగాణకు చేసింది ఏమి లేదు**

**స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



హనుమకొండ టౌన్, మే3, మేజర్ న్యూస్ : మీ ఇంటి బిడ్డగా నిండు మనసుతో ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించాలని వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ప్రజలను కోరారు. హన్మకొండ ఎర్రగట్టుగుట్ట కేఎల్ఎన్ కన్వెన్షన్ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన హసన్ పర్తి మండల బూత్ కమిటీల సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం పార్లమెంట్ ఎన్నికల్లో బూత్కమిటీ సభ్యులే కీలకం అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ కు ఓటు వేయించే బాధ్యతను



తీసుకోవాలి కార్యకర్తలు తీసుకోవాలన్నారు.వర్ధన్నపేట అభివృద్ధిని పక్కన బెట్టి భూ కబ్జాల పై దృష్టి పెట్టిన అరూరికి అసెంబ్లీ ఎన్నికలల్లో ప్రజలు బుద్ధి చెప్పారు అయినా మళ్లీ చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే బీజేపీలో చేరిన ఆరూరికి మరోసారి బుద్ధి చెప్పాలి అని పిలుపునిచ్చారు.కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే మతతత్వం పెరిగిపోయి సామాన్యులు జీవించే పరిస్థితి లేకుండా పోతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పి, కేంద్రంలో కాంగ్రెస్ ను అధికారంలో తీసుకురావాలి అని కోరారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఎన్నికలు పూర్తి అవ్వగానే శ్రీరాం సాగర్, దేవాదుల కల్వల ద్వారా రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత తను తీసుకుంటా అని అన్నారు.మడికొండ డంపింగ్ యార్డు తరలింపు విషయంలో తనపై దుష్ప్రచారం చేస్తున్నారు.అంత అవగాహన లేకుండా తను మాట్లాడను జనవాసాలకు దూరంగా డంపింగ్ యర్డ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా అని అన్నారు.రాజ్యాంగాన్ని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలి అంటే కాంగ్రెస్ కు ఓటు వేయాలి బిజెపి కి తెలంగాణ అంటే గిట్టదు బిజెపి గత పదేళ్ల లో తెలంగాణకు చేసింది ఏమి లేదు తెలంగాణ లో బీజేపీ ఎం ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతుంది అని ప్రశ్నించారు.విభజన చట్టంలోలోని ఏ ఒక్క హామీని బీజేపీ ప్రభుత్వం నెరవేర్చ లేదు.బీజేపీకి ఓటు వేసి బ్రతుకులను ఆగం చేసుకోవద్దు.బీజేపీ అభ్యర్థి గత పదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి మండలానికి ఒక గెస్ట్ హౌస్ కట్టుకున్నాడు. ల్యాండ్ పూలింగ్ పేరుతో ఓ ఆర్ ఆర్ చుట్టూ రైతుల భూములను లాక్కున్నాడు అని ఆరోపించారు.ఎన్నికల అఫిడవిట్ లోనే వందల ఎకరాల భూములు, పదుల సంఖ్యలో ఇల్లులు ఉన్నట్లు తెలుస్తోంది.ఈ ఆస్తులు అన్ని ఎక్కడి నుండి వచ్చాయి.అవినీతి, అక్రమాలు, భూకబ్జాల ద్వారానే వచ్చాయి అన్నారు.మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, డీసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య, పెరుమాండ్ల రామకృష్ణ,పింగిలి వెంకట రామ్ నర్సింహారెడ్డి, ఈసం సురేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, బూత్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యుడు బిజెపిలో చేరిక

## బిఆర్ఎస్ నుండి 50 మంది బీజేపీలో చేరిక

పరకాల ,మే 3, మేజర్ న్యూస్: పరకాల పట్టణ బిఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మండల అధ్యక్షుడు దగ్గు విజేందర్ రావుతో పాటు దుబ్బాక నటరాజ్ , పొట్లపెల్లి సుధాకర్ రావు, దగ్గు మాధవరావు, కొక్కిరాల సంపత్ రావు, పోలినేని విజేందర్ రావు, కొదాటి బాపురావు, దగ్గు రమేష్ రావు, దగ్గు రవీందర్ రావు, దగ్గు దిలీప్ రావు, దగ్గు ప్రేమ్ చందర్ రావుతో పాటు బిఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 50 మంది నాయకులు శుక్రవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బిజెపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దగ్గు విజేందర్ రావు మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి భారతదేశానికి ఎనలేని కృషి చేస్తున్న బిజెపి పార్టీ పై ఉన్న మక్కువతో ఇంతకుముందు ఆర్ఎస్ఎస్ పార్టీలో పనిచేసిన వ్యక్తిగా రాబోయే ఎన్నికలలో మరో మారు ప్రధానిగా నరేంద్ర





మోడీని చేయాలనే సంకల్పంతో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపుకై బిజెపిలో చేరినట్లు తెలిపారు. దేశం సంక్షేమంగా ఉండాలంటే నరేంద్ర మోడీ రైతుల కోసం, పేద, ధనిక వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించారాని దేశమే తన కుటుంబంగా భావించే నరేంద్ర మోడీ పార్టీలో చేరుతున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న , మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్, పరకాల పట్టణ కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలతో గారడి చేశారు



## చల్లా ధర్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే

గీసుగొండ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ సూర్య :కాంగ్రెస్ మోసపూరిత ఆరు గ్యారెంటీల నమ్మి ప్రజలు మోసపోయారని,మళ్ళీ దేవుళ్ళ మీద ప్రమాణాలు చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మే స్థితిలో ప్రజలులేరని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శుక్రవారం గీసుగొండ మండలం వంచనగిరి ,శాయంపేట, ఊకల్, మరియాపురం,గంగదేవిపల్లి,కొనాయిమాకుల, గీసుగొండ, రాంపూర్ ,గట్టుకిందిపల్లి,బాలయ్యపల్లి,మనుగొండ,చంద్రయ్యపల్లి గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలతో గ్రామాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ..కేసీఆర్ సిఎం గా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కోతలు లేవని , ఇప్పుడు 4-5 సార్లు కరెంటు పోతుందన్నారు. నేడు పంట పొలాలకు నీరందక పంటలు ఎండిపోతే రైతన్నలను పరామర్శించడానికి మంత్రులకు ఎమ్మెల్యేలకు సమయంలేదు కానీ,పార్టీ చెరికలకు మాత్రం సమయం ఉందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే దమ్ములేని ఈ చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు.బిజెపి వి మతరాజకీయాలని,కేంద్రంలో అధికారంలో పదేళ్లు ఉంది కూడా తెలంగాణాకు చేసిందేమీలేదన్నారు.కాంగ్రెస్,బిజెపి పార్టీలు రెండు



ఒక్కటేనని,తెలంగాణ ద్రోహం చేసే ఆ పార్టీలను రాష్ట్రంలో లేకుండా చేయాలంటే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు.మంచి మనిషి మన డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గారి కారు గుర్తుకు ఓటువేయాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలో జడ్పీటీసీ ధర్మారావు, మండల పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, ముంత రాజయ్య, సంపత్ , బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని ఆదరించాలి

### ఉపాధి హామీ కూలీలతో జడ్పిటిసి సాగర్



చిట్యాల, ఏప్రిల్ 3 మేజర్ న్యూస్: టిఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారపల్లి సుధీర్ కుమార్ ను ప్రజలు ఆదరించి గెలిపించాలని స్థానిక జడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు. శుక్రవారం మండలంలోని చింతకుంట రామయ్యపల్లి, చిట్యాల ఏలేటిరామయ్యపల్లి గ్రామాలలో పార్లమెంటు ఎన్నికల ప్రచారం లో భాగంగా ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల పార్టీ అధ్యక్షులు ఆరెపల్లి మల్లయ్య లు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో బిఆర్ఎస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు భీమా లాంటి అద్భుతమైన పథకాలు అందించడం జరిగిందని వివరించారు. కళ్యాణ లక్ష్మితో ఆడబిడ్డల తల్లిదండ్రులకు అండగా నిలబడ్డారని వృద్ధులకు, వికలంగులకు, ఒంటరి మహిళలకు, ఆసరా ఫించన్లతో అండగా నిలబడ్డారని గుర్తు చేసారు. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బోగస్ హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల హామీలు అమలు చేయడంలేదని, ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఎంపి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు, పాండ్రాల వీరస్వామి, అల్లం రవీందర్, టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్, చిలుముల రమణాచారి, దామెర రాజు, పులి రవి, కందుల రమేష్, కట్కూరి రాజేందర్, బుట్టి ఉపేందర్, లింగరెడ్డి, పోశాల రాజు, ఏకు ప్రవీణ్, దూడపాక సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## టెన్త్ టాపర్లను సన్మానించి 5000 వేల పారితోషికం అందచేసిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్

వేలేరు మే 03 సూర్య న్యూస్: పదవతరగతి ఫలితాల్లో వేలేరు జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ 9.7 జిపిఏ సాధించి మండల టాపర్లుగా నిలిచిన పల్లా సాహితి, సాహిత్యాలను వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ శుcకవారం విధ్యార్థుల ఇంటికి వెళ్లి ఇరువురికి మరియు వారి అమ్మ నాన్నను శాలువాతో సన్మానించి స్విట్ తినిపించి పారితోషికంగా 5000 రూపాయలు విధ్యార్థినిలకు అందచేయడం జరిగింది పై చదువుల్లో మరింత పట్టుదలతో చదివి మనcగామానికి మంచిపేరు తీసుకొని రావాలని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని కోరారు. పై చదువుల నిమిత్తం ఎటువంటి సహయం చేయడానికి అయిన వెనకాడనని తోచిన సహయం చేస్తానని మరియు పై అధికారుల దృష్టికి తీసుకెల్తానని సద్దాంహుస్సేన్ హమీ ఇచ్చారు.వీరిని కష్టపడి చదివించిన అమ్మ-నాన్నకు మరియు ఉపాద్యాయులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యcకమంలో మాజీ వార్డు మెంబర్లు బైరి అనిల్ గుండు స్వరూప నాయకులు అక్కల శంకర్ యువజన నాయకులు ఇట్టబోయిన భరత్, అక్కలcపశాంత్, గౌండ సాంబరాజు,కూరపాటిcశీకాంత్, గంగుల రణధీర్ రెడ్డి,మూడపు రాజు, కుర్సపెల్లి అజయ్, గుండు రంజిత్,ఆరీఫ్, సలీం, కృపాసాగర్, ఆసిఫ్,గుండు మహేందర్,సోంపెల్లి c పశాంత్, గణేష్,తదితర యువజన నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారి అనన్యని ఆశీర్వదించిన 2003-04 పదవ తరగతి మిత్ర బృందం



చెన్నారావుపేట మే 3 (సూర్య మేజర్ న్యూస్): చిన్నారి అనన్యని చెన్నారావుపేట జాగృతి ఉన్నత పాఠశాలలో 2003-04 సంవత్సరంలో పదవతరగతి చదివిన మిత్ర బృందం ఆశీర్వదించారు.చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన పిట్టల వీరస్వామి-లావణ్య దంపతుల కుమార్తె అనన్య నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ మహోత్సవ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ వేడుకల్లో జాగృతి పాఠశాలలో 2003-04వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన మిత్ర బృందం హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వల్ల వేణు, అన్న బీరేంద్ర, పల్లకొండ తిరుపతి, కెంచ అనిల్, రాసమల్ల సతీశ్, శీలం రమేష్, వైనాల రాజు, రొడ్డ కుమారస్వామి, గొట్టె రాజు, నల్లాల రాజు, పృద్వి రాజ్, పీరాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం పీహెచ్సీని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ అంబరీష



కేసముద్రం, మే 3 ,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అంబరీష సీహెచ్ఓ కృష్ణార్జున తో కలిసి శుక్రవారం కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏఏఎం పెనుగొండ, ఉప్పరపల్లి సబ్ సెంటర్ లను సందర్శించి వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ అంబరీష మాట్లాడు తూ...వైద్యులు, వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.

## బాధిత కుటుంబానికి వైస్ ఎంపీపీ ఆర్థిక సాయం



స్టేషన్ ఘనపూర్, మే2,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన యార పెద్దకొమురయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందారు.ఈ మేరకు శుక్రవారం వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి కొమురయ్య భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు.బాధిత కుటుంబ సభ్యులను పరమార్శించి తక్షణ ఖర్చుల నిమిత్తం 5000 వేలరూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు, బర్మా మల్లేశం, తాటికొండ సంపత్, నారబోయిన శ్రీను, నారదాస్ కుమార్, నీల కుమార్, ఎడమ రమేష్, పులి రవి,దామెర శ్రీను, బొల్లం నాగరాజు,మేకల అనిల్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షలు వాయిదా వేయాలి

### ఎన్ఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్



భూపాలపల్లి రూరల్ మే 3 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఈనెల 6 నుండి నిర్వహించే డిగ్రీ పరీక్షలను వాయిదా వేయాలని ఎన్ఎస్ఏ జిల్లా ప్రధాన కార్య దర్శి మట్టేవాడ సురేష్ డిమాం డ్ చేశారు. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు తీవ్రతమై ఎండలు బాగా కొడుతున్న సమయంలో విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బంది కలుగుతుందని అన్నారు. ఈ ఉష్ణోగ్రతకు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించినట్లయితే వారు వడదెబ్బ కు గురి అయ్యే అవకాశం ఉన్నందున డిగ్రీ పరీక్షలను వాయిదా వేయాలని విసీ చాంబర్ కి వారు హెచ్చరించారు.

### హోమ్ ఓటింగ్ ప్రారంభం



స్టేషన్ ఘనపూర్,మే3,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి, అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డిఎస్ వెంకన్న ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని హోం వోటింగ్ దరఖాస్తులు ఉన్న అన్ని గ్రామాలలో హోం ఓటింగ్ కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. హోమ్ ఓటింగ్ ఎన్నికల బృందం వారు గ్రామాన్ని స్వయంగా సందర్శించి హోం వోటింగ్ దరఖాస్తు చేసుకున్న ఓటరు ఇంటికి వెళ్లి వారి ఓటును నమోదు చేయించారు.

### ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్న బిజెపి నాయకులు



పర్వతగిరి( మే 4) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి అరూరి రమేష్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్ మాట్లాడుతూ గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం నరేంద్ర మోదీ ఉండాలని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేస్తున్నా మని అన్నారు. ప్రచారంలో ప్రజలందరూ ఈసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఉండాలని వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రతి ఒక్కరు కోరుకుంటు న్నారని మాట్లాడారు. 10 సంవత్సరాల కాలంలో ఇప్పటివరకు అవినీతి మచ్చలేని నాయకుడు నరేంద్ర మోదీ అన్ని వర్గాలకు సుపరిపాలన అందిస్తున్నారని కావున ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నరేంద్ర మోదీ బలపరచాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వీరారపు పిచ్చిరెడ్డి ,బత్తిని దేవేందర్ , థౌడోజు సాంబయ్య ,ఓరుగంటి కుమార్ ,పిల్లల రాములు నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు



### ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు సమక్షంలో భారీ చేరికలు

హనుమకొండ టౌన్, మే3, మేజర్ న్యూస్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని పాతవారిని కొత్త వారిని అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ అన్నారు.శుక్రవారం హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46, 64వ డివిజన్ మడికొండ నుంచి కాజీపేట మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ జనరల్ సెక్రటరీ ఆకుతోట ప్రశాంత్, కార్తీక్ ల ఆధ్వర్యంలో 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలోకి వచ్చే యువకులకు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పాత కొత్త అనే విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసి వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు..పార్టీలో చేరిన వారు బిఆర్ఎస్ పార్టీ యూత్ జనరల్ సెక్రటరీ ఆకుతోట ప్రశాంత్, బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు దేన కార్తీక్, మచ్చు నాని, మచ్చుశివ దేనా, సాయి దత్త, కందుల సాంబ, ముచ్చర్ల వెంకటేష్, ఆర్తిక్, విష్ణు, నరేష్, రేవంత్, శ్రీనివాస్ తో సుమారు 200 మంది యువకులు కాంగ్రెస్ లో చేరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రవిచందర్, కంటెస్టెంట్ కార్పొరేటర్లు బైరి లింగమూర్తి, వస్కుల శంకర్, డివిజన్ అధ్యక్షులు కుర్ల మోహన్, వస్కుల నాగరాజు, యూత్ నాయకులు పల్లపు అర్జున్ తో పాటు మండల డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలి



### బిజేపి ని ఎదగనివ్వకూడదు

### కడియం కావ్య ను భారీ మెజార్టీ తో గెలిపించాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల,మే 03, మేజర్ న్యూస్: రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టాలని, బిజేపిని ఎదగనివ్వకూడదని ఆ పార్టీలు గత పది సంవత్సరాల పాలనలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల మండలం వెల్లంపల్లి, పోచారం, కామారెడ్డి పల్లి అలియాబాద్ గ్రామాల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి మాట్లాడుతూ గత శాసన సభ ఎన్నికలలో నా పై నమ్మకంతో మంచి మెజార్టీ ఇచ్చి గెలిపించిన ప్రజలు, కార్యకర్తలు అదే ఉత్సాహంతో ఈ పార్లమెంట్ ఎన్నికలలో కూడా పాత కొత్త నాయకులు, కార్యకర్తలు కలిసి సమిష్టిగా మరింత కష్టపడి పరకాల నియోజకవర్గం నుండి గత మెజార్టి కంటే మూడు రేట్లు అధిక మెజార్టితో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిని డాక్టర్ కడియం కావ్య ను భారీ మెజార్టి తో గెలిపించాలని కోరారు. సమావేశంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, గన్నోజు శ్రీనివాసచారి, మండల పార్టీ అధ్య క్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

